తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, ఫిబ్రవరి 17, 2026 | సంపుటి-2 సంచిక-59 పేజీలు-12
The Largest Readers Local Digital Daily

# కేసీఆర్‌కు గిఫ్టుగా ఐదు మున్సిపాలిటీలు

- హరీశ్ రావు మార్గదర్శకంలో ఐకమత్యంగా పనిచేశాం.
- ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ విజయాన్ని ఆపలేకపోయారు
- బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

2



రామచంద్రాపురం(సిరి న్యూస్ 16): పటాన్‌చెరులో నియోజవర్గంలో గెలిచిన ఐదు మున్సిపాలిటీలను కేసీఆర్‌కు జన్మదిన గిఫ్టుగా ఇవ్వబోతున్నామని పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి హరీశ్ రావు మార్గదర్శకంలో ఐకమత్యంగా పని చేసి పటాన్‌చెరులోని అన్ని మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరవేశామని, కాంగ్రెస్ కంచు కోటలను బద్దలు కొట్టి ఐదింటికి ఐదు మున్సిపాలిటీలలో సత్తా చూపించామని అన్నారు.



# అన్నీ తానై విజయానికి చేరువై!

## నర్సాపూర్ బల్దియా గెలుపులో ఆవుల రాజిరెడ్డి కీలక పాత్ర

- ప్రతిపక్షంతో ఢీకొంటూ...కార్యకర్తలకు అండగా ఉంటూ...
- గ్రూపు విబేధాలను ఎదుర్కొంటూ జెండా ఎగురవేశారు..
- వ్యూహాత్మక రాజకీయంతో చైర్మన్ పీఠం కైవసం
- నియోజకవర్గం పార్టీలో శక్తివంతంగా మారిన ఆవుల
- పంచాయతీ, మున్సిపల్ గెలుపుతో తిరుగులేని నేతగా గుర్తింపు
- సీఎం దగ్గర మరింత పట్టు సాధించిన రాజిరెడ్డి
- కార్యకర్తల బలమే ముందుకు నడిపిస్తుందన్న రాజిరెడ్డి

3

బీఆర్ఎస్ ఇలాఖాలో బల్దియా ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. దీనివెనుక కౌన్సిలర్ల విజయంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి మార్గదర్శకుడిగా నిలిచిన ఆవుల రాజిరెడ్డి నాయకత్వంపై ప్రత్యేకంగా చర్చ జరుగుతుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకు ప్రతి దశలో తనదైన వ్యూహం, క్రమశిక్షణతో ముందుండి పార్టీకి విజయాన్ని అందించారు. ప్రజల విశ్వాసానికి, అభివృద్ధి పట్ల పార్టీ నిబద్ధతకు నిదర్శనంతో పాటు ఆవుల రాజిరెడ్డి గడపగడపకు చేసిన ప్రత్యేక ప్రచారం విజయానికి దారితీసింది. నర్సాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్‌పర్సన్‌గా ఎన్నిక కాంగ్రెస్ పార్టీకి చెందిన మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ ఎన్నికయ్యారు. కాగా వైస్ చైర్మన్ పదవిని బీజేపీకి చెందిన అభ్యర్థికి ఇవ్వడం జరిగింది. ప్రధానంగా నర్సాపూర్ మున్సిపాలిటీ పీఠం దక్కించుకునేందుకు స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతారెడ్డి వ్యూహాలు పన్నినప్పటికీ రాజిరెడ్డి రాజకీయ తంత్రం, కార్యకర్తలు, నాయకులతో ఉన్న సాన్నిహిత్యం వల్ల బెడిసికొట్టింది. దీంతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.

నర్సాపూర్,(సిరిన్యూస్)

# రామాయంపేట మున్సిపల్ పీఠం హస్తగతం

- కాంగ్రెస్ కి మెజార్టీ సీట్లు రావడంతో ముందు ప్రకటించునట్లు గానే చైర్మన్ గా గజవాడ లావణ్య నాగరాజు గుప్తా
- వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీత
- వైస్ చైర్మన్ విషయంలో అందరి అంచనాలను తారు మారు చేస్తూ పార్టీ నిర్ణయం
- ప్రమాణస్వీకారం కాగానే కాంగ్రెస్ పార్టీ భారీ విజయోత్సవ ర్యాలీ

7





5

# వనమంతా జనం

## జాతరలో ఎడ్ల బండ్ల ఊరేగింపు

పాపన్నపేట్, ఫిబ్రవరి,16 (సిరి న్యూస్): మహామహిమగల దేవాలయం ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం, భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులు పెద్ద ఎత్తున రావడం జరిగింది, కొండకోనల్లో ఎక్కడ చూసినా భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడుతున్నాయి, మహాశివరాత్రి రెండవ రోజు కూడా భక్తుల సందడి, వన దుర్గ నామస్మరణతో దేవాలయ పరిసర ప్రాంతాలు మారుమోగుతున్నాయి.

# కొలువుదిరిన కొత్త పాలక వర్గం

- మెదక్ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్
- చైర్ పర్సన్ గా కానుగు రాధిక భూపతి రాజు
- వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్
- మెదక్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



4

# కేసీఆర్‌కు గిఫ్టుగా ఐదు మున్సిపాలిటీలు

- హరీశ్ రావు మార్గదర్శకంలో ఐకమత్యంగా పనిచేశాం.
- ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ విజయాన్ని ఆపలేకపోయారు
- బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రాపురం(సిరి న్యూస్ 16):** పటాన్‌చెరులో నియోజవర్గంలో గెలిచిన ఐదు మున్సిపాలిటీలను కేసీఆర్‌కు జన్మదిన గిఫ్టుగా ఇవ్వబోతున్నామని పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి హరీశ్ రావు మార్గదర్శకంలో ఐకమత్యంగా పని చేసి పటాన్‌చెరులోని అన్ని మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరవేశామని, కాంగ్రెస్ కంచు కోటలను బద్దలు కొట్టి ఐదింటికి ఐదు మున్సిపాలిటీలలో సత్తా చూపించామని అన్నారు. ప్రతి పక్షంలో ఉండి కూడా అన్ని మున్సిపాలిటీలను దక్కించుకున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడి, ఎన్ని కుట్రలు పన్నినా బీఆర్ఎస్ విజయాన్ని కాంగ్రెస్ ఆపలేపోయిందని అన్నారు. జిన్నారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, గడ్డపోతారం బీఆర్ఎస్ చేజిక్కించుకుందని ఇంద్రేశం కూడా బీఆర్ఎస్ ఖాతాలోకి వచ్చిందని తెలిపారు. ఈసారి యువతకు ఎక్కువ అవకాశం కల్పించామని, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్ రెడ్డి కూడా పూర్తి సహకారం అందించారని చెప్పారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీలు ఎక్కడని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై ప్రజలకు ఉన్న నమ్మకమే ఈరోజు ఈ ఎన్నికలు నిరూపించాయన్నారు. ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు తప్ప ఈ రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేమి లేదన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఎస్ నాయకులు గోసుల శ్రీనివాస్ యాదవ్, కొలన్ బాల్‌రెడ్డి, గడీల శ్రీకాంత్ గౌడ్, మాణిక్యం, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య యాదవ్, మేరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం బాధ్యతల స్వీకారం

- చైర్మన్ గా చిన్న పాపని కుమార్ గౌడ్
- వైస్ చైర్మన్ గా చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి
- నూతన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం
- ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి దిశలో తీసుకపోతాం




**గుమ్మడిదల ఫిబ్రవరి 16 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్‌గా చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి సభ్యుల ఏకగ్రీవ మద్దతుతో ఎన్నికయ్యారు. సోమవారం గుమ్మడిదల మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో మొత్తం 22 మంది వార్డు కౌన్సిలర్ సభ్యులకు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించగా, చైర్మన్ పదవికి 11వ వార్డు కౌన్సిలర్ కుమార్ గౌడ్ పేరును 21 వార్డు కౌన్సిలర్ చక్రపాణి ప్రతిపాదించగా 8వ వార్డ్ కౌన్సిలర్ సంజీవరెడ్డి బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి పేరును 9వ వార్డు కౌన్సిలర్ సోనీ శేఖర్ రెడ్డి ప్రతిపాదించగా రెండవ వార్డు కౌన్సిలర్ పద్మా వెంకటరామిరెడ్డి బలపరిచారు. సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో చిన్న పాపని కుమార్ గౌడ్ చైర్మన్‌గా, చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దశరథ పాల్గొన్నారు.





### క్యాంపు నుండి నేరుగా ప్రమాణ స్వీకారానికి

ఈనెల 13వ తేదీన జరిగిన ఓట్ల లెక్కింపులో విజయం సాధించిన టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను పార్టీ అధిష్టానం నేరుగా క్యాంపుకు తరలించింది. అక్కడ కీలక సమావేశాలు నిర్వహించి, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పదవుల కేటాయింపుపై చర్చలు జరిపింది. అధిష్టానం ఎవరిని చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎంపిక చేస్తే వారికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కౌన్సిలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో సోమవారం జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కౌన్సిలర్లు నేరుగా క్యాంపు నుంచే హాజరై ఎన్నిక ప్రక్రియలో పాల్గొన్నారు.



### సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు : చైర్మన్ కుమార్ గౌడ్

గుమ్మడిదల మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని చైర్మన్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. ఏమైంది ఎన్నికైన సందర్భంగా సిరి న్యూస్ తో మాట్లాడుతూ మున్సిపాలిటీని సుస్థిరాభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం తమ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆధునిక సౌకర్యాలతో కూడిన అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. పారిశ్రామిక వాడ ప్రాంతంగా వేగంగా విస్తరిస్తున్న గుమ్మడిదలలో ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించడం తమ ధ్యేయమని అన్నారు. రహదారుల విస్తరణ, నాణ్యమైన తాగునీటి సరఫరా, సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య పరిరక్షణ, వీధి దీపాల ఏర్పాటు, పార్కులు మరియు హరితవనాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా భావిస్తూ పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన, వేగవంతమైన నిర్ణయాలతో మున్సిపాలిటీని ఆదర్శ స్థానానికి చేర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో సభ్యుల సమన్వయం, అధికారుల సహకారం, ముఖ్యంగా ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.



### సమిష్టి కృషి సమగ్ర వంతమైన ప్రణాళికతో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య

సమిష్టి కృషి, సమగ్ర ప్రణాళిక, సమర్థమైన అమలు ద్వారా గుమ్మడిదల మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తూ, ప్రతి వార్డులో అభివృద్ధి కాంతులు వెలిగేలా అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం కూడా అవసరమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే గుమ్మడిదల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి సాధిస్తుందని వైస్ చైర్మన్ విశ్వాసం వ్యక్తం చేశారు.







# అన్నీ తానై విజయానికి చేరువై!

- ప్రతిపక్షంతో ఢీకొంటూ...కార్యకర్తలకు అండగా ఉంటూ...
- గ్రూపు విబేధాలను ఎదుర్కొంటూ జెండా ఎగురవేశారు..
- వ్యూహాత్మక రాజకీయంతో చైర్మన్ పీఠం కైవసం
- నియోజకవర్గం పార్టీలో శక్తివంతంగా మారిన ఆవుల
- పంచాయతీ, మున్సిపల్ గెలుపుతో తిరుగులేని నేతగా గుర్తింపు
- సీఎం దగ్గర మరింత పట్టు సాధించిన రాజిరెడ్డి
- కార్యకర్తల బలమే ముందుకు నడిపిస్తుందన్న రాజిరెడ్డి

## నర్సాపూర్ బల్దియా గెలుపులో ఆవుల రాజిరెడ్డి కీలక పాత్ర

నర్సాపూర్,(సిరిన్యూస్)

నర్సాపూర్‌లోని ప్రతీ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో స్పష్టమైన వ్యూహంతో వ్యవహరించారు. బీఫారాల కేటాయింపులో సమర్థ నాయకత్వం వహించారు. ప్రతి అభ్యర్థికి పూర్తి సమయం కేటాయించి సమన్వయంతో ప్రచారం నిర్వహించారు. యువతకు ప్రాధాన్యం ఇచ్చి రాజకీయంగా తీర్చిదిద్దే సంకల్పం కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని చేకూర్చింది. అందులో భాగంగానే 2వ వార్డు అభ్యర్థిగా అంతారం సుధీర్ గౌడ్ 213 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించడం యువతపై పార్టీ నమ్మకానికి నిదర్శనం.


### 52 శాతం ఓట్లు రాబట్టడంతో రాజిరెడ్డి ప్రచారమే కారణం...

నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడమే కాకుండా చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడం వెనుక ఆవుల రాజిరెడ్డి వ్యూహాత్మక, పటిష్టమైన నాయకత్వం దాగివుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 52 శాతం ఓట్లు రాబట్టడంలోనే అర్థమవుతోంది. కాంగ్రెస్ పార్టీకి 1346ఓట్లు (52%), బీఆర్‌ఎస్‌కు 723 ఓట్లు (30%), బీజేపీకి 261 ఓట్లు (9%), ఇతరులు 252 ఓట్లు (9%) పోలయ్యాయి.

### అన్నీ తానై ఒంటరి పోరాటం...

2020లో జరిగిన తొలి సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవలేని పరిస్థితి నుంచి, నేడు ఆరు స్థానాల్లో ఘన విజయం సాధించడం ఆవుల రాజిరెడ్డి నాయకత్వం, వ్యూహం, పట్టుదల ఫలితమే కారణమని చెబుతున్నారు. నర్సాపూర్ రాజకీయాల్లో కర్త, కర్మ, క్రియగా నిలుస్తూ పార్టీని విజయపథంలో నడిపించిన నాయకుడిగా ఆవుల రాజిరెడ్డికి దక్కింది. నర్సాపూర్ అభివృద్ధి మా లక్ష్యం - ప్రజల విశ్వాసమే మా బలం అనే నినాదంతో ఒంటరి పోరాటం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహాన్ని కలిగిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ రాజిరెడ్డి ప్రత్యేకతను చాటుకున్నారు. ఓవైపు పార్టీలో గ్రూపు రాజకీయాలు, మరోవైపు అన్నీ తానై పార్టీ బలోపేతానికి ఒంటరి పోరాటం చేశారు. ఎవరు కలసిరాకున్నా కార్యకర్తలకు తాను అండగా ఉన్నానంటూ సొంత ఎజెండాతో పార్టీ అభ్యర్థుల ఎంపికతో పాటు వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రచార బాధ్యతలను తన నెత్తిన పెట్టుకున్నారు. ఓవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీతో ఢీకొంటూనే మరోవైపు తన పార్టీ అభ్యర్థుల విజయానికి అలుపెరుగని కృషి చేసి అన్ని వార్డుల్లో గడపగడపకు తిరుగుతూ గెలుపుకు నాంది పలికారని కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్నారు. చైర్మన్ పీఠం దక్కించుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించి పార్టీ ప్రతిష్టను మరింత పెంచి విజయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా, ఇంచార్జి మంత్రి వివేక్‌లకు బహుమతిగా అందించడంలో ఆవుల రాజిరెడ్డి కృషిని శ్లాఘించక తప్పదు. ఈ సందర్భంగా ఈ విజయానికి సహకరించిన ప్రతి ఓటరు, నాయకులు, కార్యకర్తలకు ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజాసేవలో మరింత అంకితభావంతో పని చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరపున రాజిరెడ్డి హామీనిస్తున్నారు.





## విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు

1వ వార్డు నుండి ఎం. నర్సమ్మ 252 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2వ వార్డు అంతారం సుధీర్ గౌడ్ 213 ఓట్ల మెజార్టీ సాధించారు. 3వ వార్డు నుండి ఆఫ్రీన్ 580 ఓట్ల భారీ మెజార్టీ సాధించారు. 5వ వార్డు నుంచి మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ 202 ఓట్ల మెజార్టీ సాధించి చైర్మన్ అయ్యారు. 14వ వార్డు నుంచి దుర్గప్పగారి సరళ ఆంజనేయులు గౌడ్ 162 ఓట్ల మెజార్టీ పొందారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీంపై కాంగ్రెస్ అభ్యర్థి జరీనా బేగం 59 ఓట్ల మెజార్టీ సాధించడం గమనార్హం. కాగా కొన్ని స్థానాలను తృటిలో కోల్పోయారు. వాటిలో 15వ వార్డు నుండి జ్యోతి బీఆర్ఎస్ అభ్యర్థితో సమాన ఓట్లు సాధించగా టాస్ ద్వారా ఫలితం నిర్ణయించబడింది. దురదృష్టవశాత్తు టాస్‌లో ఓటమి పాలయ్యారు.

7వ వార్డు నుండి అజ్మత్ అలీ కేవలం 17 ఓట్ల తేడాతో ఓటమి చెందారు.





# కొలువుదిరిన కొత్త పాలక వర్గం

- మెదక్ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్
- చైర్ పర్సన్ గా కానుగు రాధిక భూపతి రాజు
- వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్
- మెదక్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి16(సిరి న్యూస్) ఎట్టకేలకు ఏడాది తర్వాత మున్సిపల్ పాలక వర్గం కొలువుదిరింది. ఏడాది కాలంగా ప్రత్యేక పాలన లో కొనసాగిన మున్సిపాలిటీ సోమవారం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంతో ప్రజా ప్రతినిధుల పాలన ప్రారంభమైంది.కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులైన మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ గా కానుగు రాధిక భూపతి రాజు వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ లు ఎన్నికయ్యారు.**

మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక కొరకు మున్సిపాలిటీ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికకు స్పెషల్ ఆఫీసర్ గా జడ్పి సిఈఓ ఎల్లయ్య స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరించారు.ముందుగా వార్డు సభ్యుల ప్రమాణ సభ్యుల స్వీకారోత్సవానికి కాంగ్రెస్, బీజేపీ సభ్యులు హజరయ్యారు. బిఆర్ఎస్ సభ్యులు ఆలస్యంగా సమావేశానికి వచ్చారు.సభ్యులందరిచే స్పెషల్ ఆఫీసర్ ఎల్లయ్య ప్రమాణం చేయించి అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు.ఎన్నికను వీడియో ద్వారా చిత్రికరించారు.మెదక్ మున్సిపల్ పిఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పిఠాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 14 మంది కౌన్సిలర్లతో పాటు బీఎస్పీ 1, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది .ముందుగా 32 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు తర్వాత నిర్వహించిన చైర్మన్ ఎన్నికలకు 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానుగు రాధిక మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించారు.వారి ప్రతిపాదనను 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ బలపరిచారు .కాంగ్రెస్ పార్టీ తరపున 14 మంది కౌన్సిలర్లు ఒక బీఎస్పీ కౌన్సిలర్ ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే రోహిత్ రావు చేతులెత్తి బలపరిచారు. బిజెపి సభ్యులు ఎన్నిక సమయంలో లేకపోవడంతో 30 మంది సభ్యులలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి 16 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు .బిఆర్ఎస్ పార్టీ తరపున మూడో వార్డు కౌన్సిలర్ కొట్టాల లలితను ఆ పార్టీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు ప్రతిపాదించారు.అదే పార్టీకి చెందిన బట్టి ఉదయకుమార్ బలపరిచారు వారికి సరిపోయినన్ని ఓట్లు లేకపోవడంతో ముందుగా 16 ఓట్లు వచ్చిన కానుగు రాధికను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు. అనంతరం బి ఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరం నుండి బయటకు వెళ్లిపోయారు. కోరం ఉన్నందున వైస్ చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారులు చేపట్టారు వైస్ చైర్మన్ అభ్యర్థిగా దొంతి నరేష్ గౌడ్ ను 30వ వార్డు సభ్యులు అరుణార్థి వెంకటరమణ ప్రతిపాదించగా 31వ వార్డు సభ్యులు తోడుపునూరి శివరామకృష్ణ బలపరిచారు దీంతో వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగురాధిక దొంతి నరేష్ గౌడ్ లను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా సత్కరించారు.రాబోయే రోజుల్లో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతామని కొత్తగా ఎన్నికైన చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ లు తెలిపారు.

## కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుంది మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మున్సిపల్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగు రాధిక, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ లను ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సాధించిన విషయాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టి మెదక్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం అభినందనీయమన్నారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గం పట్టణాభివృద్ధికి కృషి చేస్తూ సేవలందించాలని



ఆయన నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కు ఆయన సూచించారు. ప్రజలు నమ్మకం ఉంచి గెలిపించిన కౌన్సిలర్లు పట్టణాభివృద్ధికి ఐక్యంగా ముందుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పట్టణాభివృద్ధికి గాను తన వంతుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన కానుగు రాధిక, దొంతి నరేష్ గౌడ్ లను, కౌన్సిలర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

అధికార కాంగ్రెస్ పార్టీ మెదక్ మున్సిపాలిటీ ని కైవసం చేసుకోవడంతో పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. మెదక్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డిజే సౌండ్ కు అనుగుణంగా డ్యాన్స్ లు చేస్తూ సందడి చేశారు.దింతో పట్టణంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

































# వనమంతా జనం

**పాపన్నపేట్, ఫిబ్రవరి,16 (సిరి న్యూస్):** మహామహిమగల దేవాలయం ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయం, భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులు పెద్ద ఎత్తున రావడం జరిగింది, కొండ కోనల్లో ఎక్కడ చూసినా భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడుతున్నాయి, మహాశివరాత్రి రెండవ రోజు కూడా భక్తుల సందడి, వన దుర్గ నామస్మరణతో దేవాలయ పరిసర ప్రాంతాలు మారుమోగుతున్నాయి, శివశక్తుల నుత్యాలతో, బోనాలు ఊరేగింపుగా అమ్మవారి సమర్పించడం భక్తుల ఆనవాయితీ, వచ్చే భక్తులు మూడు రోజులపాటు ఆలయ పరిసర పరిసర ప్రాంతాల్లో గుడారాలు వేసుకొని ఉంటారు. ఏడుపాయల జాతరలో మూడు రోజులపాటు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండడం కోసం కళాబృందాల తో సాయంత్రం వేళలో కళా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది.

### జాతర లో ఎడ్ల బండ్ల ఊరేగింపు

జాతరలో రెండవ రోజు సోమవారం నాడు ఆనవాయితీల ప్రకారం అమ్మవారికి ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహిస్తారు. ఎడ్లబండ్ల ఊరేగింపులో ప్రధానం పాపన్నపేట సంస్థాన బండి అనంతరం నాగుసానిపల్లి గ్రామానికి చెందిన బొట్టు బండి తో పాటు వివిధ గ్రామాలకు చెందిన బండ్లతోపాటు ఊరేగింపు గా ఆలయానికి బయలుదేరుతాయి. ఈ ఊరేగింపులో దేవాలయ ప్రాంతం నుండి రాజగోపురం దగ్గర వెళ్లడం జరుగుతుంది. రాజగోపురం చేరుకోగానే బండ్లకు పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి బండ్ల ఊరేగింపు ప్రారంభిస్తారు.





# బండ్ల ఊరేగింపు..భారీ బందోబస్తు

- ఏడుపాయల వన దుర్గామాత జాతరకు భారీగా తరలివస్తున్న భక్తులు
- తొక్కిసలాటలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు
- ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి
- జాతర ప్రాంతమంతటా నిరంతర నిఘా, కట్టుదిట్టమైన భద్రత
- మెదక్ అదనపు ఎస్పీ మహేందర్

**పాపన్నపేట్ ఫిబ్రవరి, 16 (సిరి న్యూస్):** సోమవారం జరుగుతున్న రెండవ రోజు ఏడుపాయల వన దుర్గామాత జాతర సందర్భంగా నిర్వహిస్తున్న బండ్ల ఊరేగింపును పురస్కరించుకొని అదనపు ఎస్పీ శ్రీ మహేందర్ గారు జాతర ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును స్వయంగా పరిశీలించారు. బండ్ల ఊరేగింపు మార్గం, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను అదనపు ఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏడుపాయల వన దుర్గామాత జాతర రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుండటంతో, బండ్ల ఊరేగింపును తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ గారు ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా నియంత్రించడం, పార్కింగ్ ప్రాంతాల్లో సిబ్బందిని నియమించడం, క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అలాగే జాతర ప్రాంతమంతటా నిరంతర పోలీస్ నిఘా కొనసాగిస్తూ, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అదనపు ఎస్పీ తెలిపారు.


















# నర్సాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా

- చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్
- వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్
- ఆవుల రాజిరెడ్డి కృషి , అండదండలతో

**నర్సాపూర్ ఫిబ్రవరి 16 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 5 కాంగ్రెస్ 6 బిజెపి 4 కౌన్సిలర్ గెలిచారు మూడు పార్టీలకు మ్యాజిక్ ఫిగర్ లేనందున హంగు ఏర్పడింది చైర్మన్ పదవి కోసం మూడు పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ అంతిమంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి కాంగ్రెస్ దక్కింది 5 వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ లక్ష్మి రాజు యాదవ్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది వైస్ చైర్మన్ 13 వ వార్డు బిజెపి కౌన్సిలర్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ ఎన్నికయ్యారు . కౌన్సిలర్ గా గెలిచిన అభ్యర్థులను కార్యాలయంలో కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు 8 మంది కౌన్సిలర్లు మ్యాజిక్ ఫిగర్ ఉండాలి కానీ మూడు పార్టీలకు మేజిక్ ఫిగర్ లేనందున ఎన్నిక ఉత్కంఠంగా సాగింది మూడు పార్టీలు ప్రయత్నాలు చేసినప్పటికీ అంతిమంగా కాంగ్రెస్ ,బిజెపి మధ్య ఒప్పందం కుదుర్చుకొని లక్ష్మీ రాజు యాదవ్ చైర్మన్ ఎన్నిక కాగా రెండవవాడు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సుధీర్ గౌడ్ ప్రపోజల్ చేయగా కౌన్సిలర్ దుర్గప్ప గారి సరళ ఆంజనేయులు గౌడ్ బలపరిచారు నాలుగు కౌన్సిలర్లు మద్దతు తెలుపడంతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి తప్పించుకుంది బుచ్చేష్ యాదవ్ కు నాలుగవ వార్డు కౌన్సిలర్ రాజమణి మురళి యాదవ్ ప్రపోజల్ చేయగా ఎనిమిదవ బిజెపి కౌన్సిలర్ బలపరచడంతో కాంగ్రెస్ బిజెపి కౌన్సిలర్ మద్దతుతో వైస్ చైర్మన్ ఎన్ను కోవడం జరిగింది ఎన్నిక సమయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరు అయ్యారు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కృషితో అండదండలతో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి దక్కించుకున్నారు

## ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో
# గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

- ఐదు ప్రాంతాల్లో మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన
- సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి

**రామాయంపేట, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్)**రామాయంపేట మండలం లోని R వెంకటాపూర్ గ్రామంలో మినీ వాటర్ ట్యాంకు ల నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. గ్రామం లోని రామాలయం ముందు,SC కాలనీ,Sc స్మశాన వాటిక ముందు,మాల వాడకు, హిందూ స్మశానవాటిక,పిట్టల వాడలో మీది వాటర్ ట్యాంక్ లను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని తెలిపారు. రాజకీయాలకు తాను కొత్తగా వచ్చినా, అభివృద్ధి విషయంలో వినడానికి వేసే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు తాను గ్రామ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటివి దశల వారిగా పూర్తి చేస్తారని ఆమె హామీ ఇచ్చారు. అందరూ బాగుండాలి... గ్రామ సంక్షేమానికి అందరూ సూచనలు ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో ఐదు ప్రాంతాల్లో మినీ వాటర్ ట్యాంకులను కట్టిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి నీ కొంతమంది కావాలని అడ్డుకుంటే వారిని గ్రామ ప్రజలు చూసుకుంటారని తెలిపారు. జిల్లాలో నే ఆర్ వెంకటాపూర్ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చి దిద్దడానికి తాను శాశ్వత కృషి చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని వెంకు ఉమా సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనురాధ నరేష్, వార్డ్ సభ్యులు గట్టయ్య, స్వామి, ఎల్లం ,నాగరాణి గ్రామస్తులు సంజీవరెడ్డి,సీద్దరాం రెడ్డి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు





# ప్రజల సహకారంతో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**13వ వార్డ్ కౌన్సిలర్ మూడు చింతల నరేందర్ రెడ్డి**

**గుమ్మడిదల ఫిబ్రవరి 16 (సిరి న్యూస్ ):** ప్రజల సహకారంతో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని గుమ్మడిదల మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ మూడు చింతల నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం వార్డు కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయన విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వార్డు ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని, వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల ఆశీర్వాదం ప్రోత్సాహం వల్లే తాను కౌన్సిలర్గా గెలుపొందాలని ఆయన తెలిపారు. ఈ విజయం పూర్తిగా ప్రజలకే అంకితమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించడం తన ధ్యేయమని చెప్పారు. వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలైన తాగునీటి కొరత, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, రహదారుల దుస్థితి, వీధి దీపాల సమస్య, పారిశుధ్య



లోపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వెల్లడించారు. సమస్యలను గుర్తించి దశల వారీగా పరిష్కారం దిశగా చర్యలు చేపడతానన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, పేద కుటుంబాల అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారానికి కట్టుబడి ఉంటానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ తులసీ దాస్, జయశంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్ రెడ్డి, మద్దెటి మల్లేష్ యాదవ్, కాలకంటి రాజిరెడ్డి, కవ్వం రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పడమటి రవీందర్ రెడ్డి, కరెంట్ ఆంజనేయులు, మద్దెటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట మున్సిపల్ పీఠం హస్తగతం

- కాంగ్రెస్ కి మెజార్టీ సీట్లు రావడంతో ముందు ప్రకటించునట్లు గానే చైర్మన్ గా గజవాడ లావణ్య నాగరాజు గుప్తా
- వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీత
- వైస్ చైర్మన్ విషయంలో అందరి అంచనాలను తారు మారు చేస్తూ పార్టీ నిర్ణయం
- ప్రమాణస్వీకారం కాగానే కాంగ్రెస్ పార్టీ భారీ విజయోత్సవ ర్యాలీ



రామాయంపేట, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) రామాయంపేట మున్సిపల్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థిని చైర్మన్గా ఎన్నుకున్నారు. సోమవారం రామయంపేట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి రామాయంపేట మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉన్నాయి. అందులో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 8 మంది కౌన్సిలర్లతో పాటు, టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, ఒక బిజెపి కౌన్సిలర్ సమావేశానికి సకాలంలో హాజరయ్యారు. ముందుగా ఆర్డీవో జయ చంద్రారెడ్డి హాజరైన సభ్యుల చేత సంతకాలు తీసుకున్నారు. ఆ తర్వాత చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. చైర్మన్గా గజవాడ లావణ్య ఎన్నికైనట్లు ఆర్డిఓ ప్రకటించారు. కోరం ఉన్నందున వైస్ చైర్మన్ ఎన్నికను కూడా ఆయన నిర్వహించారు. వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీత ఎన్నికైనట్టు ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రామాయంపేట పట్టణం అభి వృద్ధిని చేసి చూపుతామని తెలిపారు.

## భారీ విజయోత్సవ ర్యాలీ...

రామాయంపేట మున్సిపాలిటీ నీ కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవడంతో ఆ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గా గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీత తో పాటు మరో ఆరుగురు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారందరూ అక్కడి నుండి మహంకాళి దేవాలయం పోయి ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో సభ్యులచేత నూతన ప్రమాణస్వీకార కార్యక్రమం ప్రారంభం కాగానే పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఎన్నికల కార్యక్రమం అయిపోగానే ప్రజలందరూ మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లి చైర్మన్, వైస్ చైర్మన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మద్దెల మాధవి, చౌదరి చరిత, కోక్కు ప్రవీణ్ కుమార్, బిజెపి కౌన్సిలర్ జంగంపల్లి శివశంకర్ లు కార్యక్రమం కాగానే సన్మానం అనంతరం వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అక్కడ నుండి మహంకాళి టెంపుల్ కు చేరుకొని విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్నారు.. బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ సుభాష్ నగర్, దళితవాడ సిద్దిపేట పార్టీ కార్యాలయానికి చేరుకుంది. మార్గమధ్యములో పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు చైర్మన్, వైస్ చైర్మన్, అధికార పార్టీ కౌన్సిలర్లకు ఘన స్వాగతం పలికారు. రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గజవాడ లావణ్య .. ముందుగా నూతనంగా ఎన్నికైన 12 మంది వార్డు కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ఇంచార్జి ప్రొసీడింగ్ అధికారి తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, డి ఎల్ పి ఓ సాయి బాబా... అనంతరం వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీత ని ఎన్నుకున్న కౌన్సిలర్లు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య, (కాంగ్రెస్),వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత (కాంగ్రెస్) వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.





### రామాయంపేట మున్సిపాలిటీ

**మొత్తం వార్డులు 12.
కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు
గెలుపొందింది. అందులో బి ఆర్ ఎస్ 3
బీజేపీ. 1 ఉన్నాయి. రామాయంపేట
మున్సిపల్
చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన గజవాడ
లావణ్య ఏకగ్రవం గా విజయం సాధించారు.
ఈమె పేరును (బైరం స్వప్న 4 వార్డు
ప్రతిపాదించారు. )
(బలపరిచింది దేవుని రంజిత్
9 వార్డు ) అలాగే
పోచమ్మల నవనీత వైస్ చైర్మన్ (ఏకగ్రీవం)
అయింది. అదే కాంగ్రెస్ పార్టీకి చెందిన
డా కి శ్యామల 12 వార్డు ప్రతిపాదించారు.
ఏడవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి
గజవాడ నాగరాజు బలపరిచారు.**
















# కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించిన వార్డు ప్రజలు



**గుమ్మడిదల, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్‌గా ఇటీవల ఎన్నికైన సరెడ్డి గారి పద్మా వెంకటరామిరెడ్డిని వార్డు ప్రజలు ఘనంగా సన్మానించారు. సోమవారం మున్సిపల్ కౌన్సిలర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, తనను విశ్వసించి అధిక మెజారిటీతో గెలిపించిన ఓటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసుకుని శుభాకాంక్షలు స్వీకరించారు. ప్రజలు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఆమెను సత్కరించారు. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, రహదారుల వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని పద్మా వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, వెంకట్రాం రెడ్డి, ముత్యాల రంగారెడ్డి, పోచుగారి పాపిరెడ్డి, అమ్మగారి వెంకట్ రెడ్డి, ఐలేని సత్తిరెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రామ్ రెడ్డి, బి. అరవింద్ రెడ్డి, టెంట్ హౌస్ రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆలేటి నాభూషణం, పి. ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పార్వతి పరమేశ్వరుల
# ఊరేగింపు మహోత్సవం

**రాయికోడ్, ఫిబ్రవరి 16(సిరిన్యూస్):** రాయికోడ్ మండలం కుస్నూర్ గ్రామంలోని పార్వతీపరమేశ్వరుల దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. గత వారం రోజుల నుండి ర్వాహకులు, గ్రామ పెద్దలు, సప్తాహ నిర్వహించారు. పండగ ను పురస్కరించుకొని పార్వతీపరమేశ్వరుల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, గ్రామస్తుడు శేఖర్ పాటిల్ మంగళవాయిద్యాలతో దేవస్థానం నుండి కల్యాణ మండపంకు ఆదిదేవుళ్ళను తీసుకువచ్చి మండపంలో అర్చకుల వేదమంత్రాలతో గణపతి పూజ,మంగళగౌరీ పూజ చేసి కల్యాణ ప్రక్రియ గావించి మాంగళ్య కృతువు నిర్వహించారు. సోమవారం కళాకారుల ఆటపాటలతో ఆది దేవుళ్ళ ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీపరమేశ్వరులను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో నిర్వాహకులు మాజీ ఎంపిటిసి శివకుమార్ పాటిల్, కమిటి అధ్యక్షులు బస్వారాజ్, సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ పి. సతీష్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజలు, వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర



- లక్ష్మీ నరసింహ స్వామి వాడల్లో ఊరేగింపు

**జిన్నారం: పిబ్రవరి 16 (సిరి న్యూస్) :** మహా శివరాత్రి సందర్భంగా ఊట్ల గ్రామాలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర లో భాగంగా లక్ష్మి నరసింహ స్వామి ఊరేగింపు ఆదివారం రోజున వాడలో నిర్వహించడం జరిగింది భక్తి శ్రద్ధలతో మహిళలు హరతులు కొబ్బరికాయలు కొట్టి దర్శించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు పట్లోళ్ల జాంగిరెడ్డి, నమస్తే తెలంగాణ యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జింకల మధు, దొమ్మ దుర్గయ్య, వడ్ల వీరేష్ లింగం చారి, సంబరబోయిన సత్యనారాయణ, కర్రే రామకృష్ణ, పూజారి చిన్న శ్రీను, బోగురు శ్రీనివాస్, నీరు మల్లేష్, సిద్దుల ప్రవీణ్, పట్లోళ్ల భూపాల్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు చిన్నలు యువజన సంఘాల యువకులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలు
# భక్తులకు పండ్ల పంపిణీ

**మునిపల్లి, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మునిపల్లి మండల కేంద్రంలోని సంగమేశ్వర ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా మునిపల్లి గ్రామ సర్పంచ్ రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే శివయ్యకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం.. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని సర్పంచ్ ఆ పరమశివుడిని ప్రార్థించారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు సేవలు అందిస్తూ వారి ఉపవాస దీక్షల విరమణకు తోడ్పడ్డారు. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పట్లుల రాఘవేందర్ పటేల్, శివకుమార్ పటేల్, రాహుల్ ముదిరాజ్, వంశీ కుమార్, వీరు యాదవ్, సుదర్శన్, శివ స్వాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లోకకళ్యాణార్థమై
# శివపార్వతుల కళ్యాణం



**గుమ్మడిదల, ఫిబ్రవరి 16( సిరి న్యూస్) :** గుమ్మడిదల పురపాలక సంఘంలోని భవాని శంకర దేవాలయం లో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి లోకకళ్యాణార్థమై శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు శంకర్ శర్మ, అనంతరామ శర్మల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలమున ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయం ఆవరణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం ద్వారా గ్రామానికి శాంతి, సౌభాగ్యం, సస్యశ్యామలం కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా మోటె సుమలత





- వైస్ చైర్పర్సన్ గా పట్లోళ్ల మాధవి రెడ్డి






**పటాన్ చెరు, పిబ్రవరి 16, (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ పురపాలక సంఘం పరిధిలోని లక్టారం వార్డు కార్యాలయంలో సోమవారం ఇస్నాపూర్ పురపాలక సంఘం చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక అదికృత అధికారి పి.శ్రీకాంత్ నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి నీలం కవిత ముదిరాజ్ కి 13 ఓట్లు, బీఆర్ఎస్ పార్టీ నుండి మోటే సుమలత కి 15 ఓట్లు వచ్చాయి. ఇందులో అధిక ఓట్లు వచ్చిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మోటే సుమలత ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా అల్లంరెడ్డిగారి లక్ష్మికి 13 ఓట్లు, పట్లోళ్ల మాధవి రెడ్డికి 15 ఓట్లు రాగా పట్లోళ్ల మాధవి రెడ్డిని వైస్ చైర్ పర్సన్ గా ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ మోటే సుమలత, వైస్ చైర్పర్సన్ పట్లోళ్ల మాధవి రెడ్డి లను పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా ఎక్స్ అఫీషియో ఓట్లను ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. ఇస్నాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నిక సందర్భంగా సైబరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.


# లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి లయన్ మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ అవార్డు




**రామాయంపేట, ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :** రామాయంపేట కు చెందిన లయన్ రాజశేఖర్ రెడ్డి కి మెల్లివిన్ జోన్స్ ఫెరోషిప్ అవార్డు లభించింది. లయన్స్ అంతర్జాతీయ సంస్థ 1917 సంవత్సరంలో అన్ని వర్గాల వారికి అవసరమున్న మేరకు సేవలందించాలని (WE SERVE) మేము సేవలందిస్తాం అను నినాదంతో స్థాపించి, ప్రారంభించి నేడు అంతర్జాతీయంగా 200 దేశాలలో వివిధ రంగాలలో ఆర్తులకు సేవలందిస్తున్న లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు లయన్ మెల్విన్ జోన్స్ పేరిట నెలకొల్పిన అత్యంత ప్రతిష్టాకరమైన మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ ను లయన్స్ జిల్లా 320డి గవర్నర్ లయన్ ఏ. అమర్నాథ్ రావు, లయన్ ఘట్టమనేని బాబురావు ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ , జిల్లా 320డి ముఖ్య నాయకుల సమక్షంలో శనివారం రాత్రి కొంపల్లి-కండ్లకోయ లోని నిమ్మల కన్వెన్షన్ లో PDG,MJF, PMJF ల సన్మాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రామాయంపేట ఆధ్వర్యంలో గత మూడున్నర దశాబ్దాలుగా రక్త, అవయవ దానముల, వృద్ధులకు ఆరోగ్య శిబిరముల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటే కార్యక్రమాలు, ప్రతిభావంతులైన యువతి యువకులకు చేయూతనిస్తూ వివిధ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తు, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థకు సహకరించినందులకు క్లబ్ చార్టర్ సభ్యుడు లయన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కి మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ ను అందజేయడం జరిగింది.. కాగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కంటి పరీక్ష, చికిత్స కేంద్రాలకు, ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు, కంటి ఆసుపత్రులకు, వృద్ధ ఆశ్రమాలు, శిశు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి అంతర్జాతీయంగా తమ నిధులను కేటాయిస్తుంది... 1990 క్లబ్ చార్టర్ సభ్యునిగా చేరి, వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, రాజశేఖర్ రెడ్డి ఈ సంస్థకు వెయ్యి డాలర్ల నిధిని అందించినందులకు లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ డాక్టర్ పట్టిహిల్ , పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ ఫిబ్రషియో అలివేరా ఆదికారికంగా జారీ చేసిన ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను లయన్స్ జిల్లా గవర్నర్ ఏ. అమర్నాథ్ రావు ప్రధానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో లయన్స్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు, క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ టి.శేషాచారి, లయన్ దేమే యాదగిరి, Tuwj (iju)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.జి.శ్రీనివాస శర్మ లతో పాటు జిల్లాలోని వివిధ క్లబ్బుల ముఖ్య లయన్స్ నాయకులు పాల్గొని రాజశేఖర్ రెడ్డిని అభినందించారు.

# రెండు పార్టీలు బడే మియా చోటే మియా

**నర్సాపూర్ ఫిబ్రవరి 16 (సిరి న్యూస్):** అనైతిక పోత్తుతో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకి దక్కించుకుంది అని సునీత రెడ్డి అన్నారు సునీతా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిజెపి రెండు కూడా బడే మియా చోటు మియా అన్నట్టుగా ఉన్నది ఈ రెండు పార్టీలు కూటమి అనైతికంగా ఉందని ఇది ప్రజాస్వామ్యం కూని చేసినట్టుగా ఉంది అన్నారు మా కౌన్సిలర్లతో ఎన్నిక నిర్వహించుకుందామని అనుకున్నాం కానీ అనైతికంగా పొత్తు వలన మున్సిపల్ చైర్మన్ పదవి లభించిందని అన్నారు నర్సాపూర్ అభివృద్ధికి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు



# పాలాటలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**మనోహరాబాద్, ఫిబ్రవరి 16. సిరి న్యూస్** మండలంలోని పాలాట గ్రామంలో సోమవారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో పెండింగ్ లో ఉన్న పలు పనులకు శంకుస్థాపన చేశామని సర్పంచ్ తెలిపారు. అలాగే రూ. 3 లక్షల తో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి మహేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్ , సంతోష్, మధు, వెంకటేష్, శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధుల తో బోరు బావి తవ్వించిన ప్రముఖ సంఘ సేవకులు



**శివంపేట్ ఫిబ్రవరి 16 ( సిరి న్యూస్ :** శివ్వంపేట మండల కేంద్రంలోని ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హామీ మేరకు మొదటి వార్డులో ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పప్ప మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి బోరుబావి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ షేర్పల్లి నరేష్, కొవ్వూరి యాదగిరి కమలయ్య గారి మల్లేశ్వరి నరసింహులు పెద్దకోళ్ల విక్రం, రెడ్డిపల్లి అశోక్, మాజీ వార్డు సభ్యులు, వంజరి కొండల్, కొవ్వురి వెంకటేష్, బాసంపల్లి పోచ గౌడ్,ముయ్యడ్డి సింహం, సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, దడువై అశోక్, దొడ్ల అశోక్, వరగంటి రమేష్ గుప్త,పైనం యాదగిరి పెద్ద ఎత్తున పీఎంజి యువసేన సభ్యులు కాలనీ వాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శించుకోనున్న శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు

మహాశివరాత్రి భాగంగా మంగళవారం రోజు ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకోనున్న రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు.






# ఢిల్లీలో వైరం గల్లీలో స్నేహం

- ఢిల్లీలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు వైరం
- మెదక్ బల్దియా లో దోస్త్
- మెదక్ ప్రజలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ
- అధికారంలో లేకున్నా 15 సీట్లు గెలిచాం
- అధికార పార్టీ కన్నా ఎక్కువ ఒక్క సీటు బిఆర్ఎస్ కే వచ్చింది
- బిఆర్ఎస్ పార్టీ ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు, ఓటర్లకు కృతజ్ఞతలు
- మాజీ డిప్యూటీ స్పీకర్ , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి16(సిరి న్యూస్ :** ఢిల్లీలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వైరమున్న మెదక్ బల్దియా లోకాంగ్రెస్ ,బిజెపి, బీఎస్పీ సహకరించుకోవడం. అనైతిక చర్య అని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు . నిత్యం కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తు పోసుకుంటూ... మెదక్ మున్సిపల్ పోరులో ఇరు పార్టీలు సహకరించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరోసారి మెదక్ ప్రాంత ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని చెప్పారు. అభివృద్ధి పేరుతో ఎన్నికల రాగానే ఇష్టం వచ్చిన వాగ్దానాలు చేస్తూ ప్రజలను ప్రలోభ పెడుతుందని గుర్తు చేశారు. ఎన్నికల్లో మద్యం ,డబ్బు ఏరులై పారిన ప్రభుత్వ అధికారులు, పోలీస్ శాఖ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. అభ్యర్థులను ప్రచారం చేయనీయకుండా చేశారని , కేవలం అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఆరోపించారు. ప్రజలు గమనిస్తున్నారని , బిఆర్ఎస్ పై నమ్మకాన్ని ఉంచి కాంగ్రెస్ కన్నా అధిక స్థానాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే సమయంలో మెదక్లో అవినీతి జరగకుండా చూసే బాధ్యత కౌన్సిలర్ల పై ఉందని, వారికి బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కెసిఆర్ ఆదేశాల మేరకు మెదక్ లో బిఆర్ఎస్ పార్టీ గట్టిగా పని చేసిందని అందుకే ప్రజలు ఆదరించి కాంగ్రెస్ కన్నా పెద్ద మెజార్టీతో సభ్యులను గెలిపించాలని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెదక్ పట్టణాభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. మున్సిపల్ శాఖలో ఏ అవినీతి జరిగిన భయపడకుండా ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ తీర్పును శిరసా వహించి ప్రజల కోరిక మేరకు పని చేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ.... కెసిఆర్ , హరీష్ రావు మెదక్ గురించి ముందే చెప్పారని, మెదక్ లో రౌడీయిజం నడుస్తుందని నివారించా లంటే బలంగా ప్రజలను ఏకం చేయాలని అన్నారని గుర్తు చేశారు. వార్డులో తిరుగుతుంటే ప్రజలే బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూస్తారని వారికి తగ్గట్టుగా అభివృద్ధి మరియు వారికున్న సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ... విపరీతమైన డబ్బులు , మద్యం పంచడంలో కాంగ్రెస్ పార్టీ ముందుందని అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అధికార పార్టీ పోలీస్ అధికారులతో ఒత్తిడి చేసి ఓట్లను దెబ్బతీయాలని ఆలోచన చేసిందని , అలాంటి పట్టించుకోకుండా ప్రజలు స్పష్టంగా బిఆర్ ఎస్ పార్టీకి మెజార్టీ ఇచ్చారని పేర్కొన్నారు. అట్రాసిటీ కేసుల పోలీస్ అధికారులు పెట్టడం సమంజసం కాదని అన్నారు. అధికార పార్టీకి పోలీసు అధికారులు ఇంతగా సహాయం చేయడం ఎక్కడ చూడలేదని విమర్శించారు. ప్రజలు విశ్వసించి కాంగ్రెస్ కన్నా ఎక్కువ మెజార్టీతో కౌన్సిలర్లను గెలిపించడం కాంగ్రెస్ కు బుద్ధి చెప్పినట్లేనని అన్నారు. ప్రజలు మనపై ఉంచిన విశ్వాసాన్ని మరింత పెంచుతూ మెదక్ మున్సిపల్ లో ప్రతిక్షణం అభివృద్ధి పై పోరాటం చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు విశ్వసించి పూర్తి మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ సూచన మేరకు హరీష్ రావు, పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మెదక్ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. మెదక్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆగడాలను గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిలబడతారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులుతోపాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు రాజవ్వ,లలిత, స్వరూప,గంగామణి,జుబెర్ అహ్మద్, అనీస్ ఫాతిమా, సంధ్య, రాజశేఖర్, మహమ్మద్ గౌస్, శృతి,సోహెల్ మోహిద్దీన్, దీపక్, రాణి, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.






## తూప్రాన్ మున్సిపల్ పీఠాన్ని

# బిఆర్ఎస్ పార్టీ కైవసం




**తూప్రాన్ ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో 16 రు వార్డులకు బి ఆర్ ఎస్ పార్టీ తొమ్మిది స్థానాలు గెలుచుకోగా నాలుగు స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవగా మూడు స్థానాలు బిజెపి పార్టీ గెలవడంతో బిఆర్ఎస్ పార్టీకి సరిపోను మెజారిటీ ఉండడంతో సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ సభ్యుని ఎన్నుకునే క్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని చెలిమెల ప్రియాంక మౌనం వహించడంతో బిజెపి పార్టీకి చెందిన 7 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మన్నె స్వామి మద్దతు తెలపడంతో టిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడం జరిగింది చిన్నపాటి ఉద్రిక్తతల మధ్య చైర్మన్ పదవిని దక్కించుకున్న బిఆర్ఎస్ పార్టీ అల్లర్లు జరిగే అవకాశం ఉన్నందున తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐరంగ కృష్ణ భారీ పోలీస్ బందబస్తును ఏర్పాటు చేశారు మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పర్యవేక్షించారు



# కళ్యాణ మహోత్సవం



- పాల్గొన్న ప్రముఖ కాంగ్రెస్ నాయకులు
- మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి

**శివంపేట్ ఫిబ్రవరి 16 ( సిరి న్యూస్):** మెదక్ జిల్లా శివంపేట మండలం చండీ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్,శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారి దర్శన భాగ్యం చేసుకోవడం జరిగింది.అలాగే అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలు నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. అలాగే చండి గ్రామ పెద్దలు వచ్చినటువంటి నాయకులకు గౌరవంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే అల్లిపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జరగబోయే వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో *కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్. సీనియర్ నాయకులు రాధాకృష్ణ, దడిగ నరేష్, రవీందర్ యాదవ్,చండి వెంకటేష్,అశోక్,పాంబండ చారి, ఫైజాబాద్ శ్రీనివాస్ రెడ్డి,అల్లిపూర్ సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ పిట్ల శ్రీనివాస్,మన్నె శ్రీనివాస్,కార్యకర్తలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు...

# ఉమామహేశ్వర కళ్యాణ మహోత్సవం



- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీతారెడ్డి
- అన్నదానం నిర్వహించిన పబ్బ సరూప రాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు!

**శివంపేట్ ఫిబ్రవరి 16 ( సిరి న్యూస్):** మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా గత రెండు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా శ్రీఉమామహేశ్వరుల కళ్యాణం ఆలయ ధర్మకర్తలు పబ్బ రమేష్ గుప్త, స్వరూప దంపతులు, పబ్బ మహేష్ గుప్త, స్వాతి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం కమనీయంగా అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగింది. అంతకు ముందు మృత్యుంజయ హోమం, రుద్రాభిషేకం క్రతువులను వేద పండితులు శాస్త్రుల వామన శర్మ నెత్రుత్వంలో అర్చకులు జరిపించారు. ఉమామహేశ్వరుల కళ్యాణ వేడుకలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి ఆశీస్సులుఅందుకున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులు మండల ప్రజలపై ఎల్లపుడు ఉండాలని, ఇంతటి ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్న పబ్బ రమేష్ కుటుంబ సభ్యులకు మరింత సేవ చేసుకునే భాగ్యం నిండుగా కలిగించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు ఆమె అన్నారు. అనంతరం పబ్బ మహేష్ గుప్త కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో భక్తులందరికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.స్వామివారి కళ్యాణవేడుకలలో గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,సర్పంచులు వెంకటేశ్వర్, బ్యాగరి నర్సయ్య, విజయ్ నాయక్, మోకాళ్ల నవీన్, చింతకాయల కుమార్, సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి రామగౌడ్,జంగం విజయ వెంకటేష్,వంజరి గౌరీశంకర్, కొండల్, బాసంపల్లి పోచగౌడ్,పైనం యాదగిరి, పవన్ గుప్త,చంద్రకళ శ్రీశైలం యాదవ్, మర్రి మహేందర్ రెడ్డి, కల్లూరి వెంకటేష్, అధిక సంఖ్యలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా చల్మనాయ స్వామి
# కళ్యాణ మహోత్సవం



**మనోహరాబాద్, ఫిబ్రవరి 16. సిరి న్యూస్:** మండలంలోని చెట్ల గౌరారం గ్రామ శివారులో ఉన్న చల్మనాయ గుట్టలో శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని గత రెండు రోజుల నుండి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ దివ్య శ్రీహరి గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ ముదిరాజ్ తదితరులు స్వామి వారి కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## చెట్ల గౌరారంలో బోనాల ఊరేగింపు



**మనోహరాబాద్, ఫిబ్రవరి 16. సిరి న్యూస్ :** మహాశివరాత్రి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని చెట్ల గౌరారం గ్రామంలో మహిళలు ఇంటింటికి బోనాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామ శివారులో ఉన్న చల్మనాయ గుట్ట లో వెలసిన చల్మనాయ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించి స్వామివారికి సమర్పించారు. స్థానిక సర్పంచి దవ్య శ్రీహరి గౌడ్ లతోపాటు పలువురు మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహిస్తుండగా డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సమావేశ

**కొల్చారం ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :**కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ మొదటి సమావేశం వరిగుంతం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎక్కడ ప్రతిష్టించాలి ప్రభుత్వ పర్మిషన్లు విగ్రహ రూపకల్పన శిల్పి ఎంపిక విరాళాలు సేకరించే విధానం మరియు పారదర్శకతపై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందని తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన
# తుప్రాన్ నూతన పాలకవర్గ సభ్యులు



**తూప్రాన్ ఫిబ్రవరి 16 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ నూతన పాలకవర్గం సోమవారం రోజు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ను హైదరాబాదులోని తన నివాసంలో నూతన పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు తినిపించి శాలువాలతో సన్మానించారు అభినందనలు తెలిపిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ కార్యక్రమంలో చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి పాలకవర్గ సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు..



- మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ వంగేటి ప్రతాప్ రెడ్డి

## జిన్నారం మున్సిపాల్టీ

# చైర్మన్ నక్కిర్తి జనార్ధన్

**జిన్నారం : ఫిబ్రవరి 16 (సిరి న్యూస్) :** జిన్నారం పురపాలక సంఘంలో రాజకీయ అనిశ్చితికి తెరపడుతూ నూతన పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఎన్నికల ప్రక్రియ అంతా అధికారుల పర్యవేక్షణలో పారదర్శకంగా సాగగా, ప్రధాన పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నిక కావడం విశేషం.యాట జనార్ధన్ ఏకగ్రీవ ఎన్నిక అధికృత అధికారి అఖిలేష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కీలక సమావేశానికి మున్సిపాలిటీలోని వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. తొలుత మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా ఎన్నికైన 20 మంది వార్డు సభ్యులతో అధికారులు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికలో నాక్కిర్తి జనార్ధన్ పేరును సభ్యులు ప్రతిపాదించారు. సమావేశానికి హాజరైన 14 మంది సభ్యులు ఈ ప్రతిపాదనకు పూర్తి మద్దతు తెలపడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు.

వైస్ చైర్మన్‌గా వంగేటి ప్రతాపరెడ్డి

అదేవిధంగా వైస్ చైర్మన్ పదవికి జరిగిన ఎన్నికలో వంగేటి ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికలు ముగియడంతో మున్సిపల్ కార్యాలయం వెలుపల మద్దతుదారులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తాం

పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ నక్కిర్తి జనార్ధన్ మాట్లాడుతూ.. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారం, అంతర్గత రహదారుల నిర్మాణం, పారిశుధ్యం మరియు వీధి దీపాల వంటి మౌలిక వసతుల మెరుగుదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తాం. అందరి సహకారంతో జిన్నారాన్ని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి కూడా పట్టణ పురోగతిలో చైర్మన్‌కు పూర్తి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ఘట్టంతో జిన్నారం మున్సిపాలిటీలో కొత్త రాజకీయ అధ్యాయం మొదలైంది. పరిశ్రమల ప్రాంతమైన



పటాన్చెరు సమీపంలో ఉన్న ఈ మున్సిపాలిటీకి నూతన నాయకత్వం రావడంతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## పేట మున్సిపాలిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్

# కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం



**సదాశివ పేట. ఫిబ్రవరి 16. (సిరి న్యూస్) :** సదాశివ పేట మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిలర్ ల ప్రమాణస్వీకారం పూర్తయింది. సంగారెడ్డి జిల్లా ఆర్డీవో, ఎన్నికల అధికారి గున్నాల రాజేందర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ టి. శివాజీ సమక్షంలో నూతనంగా ఎన్నికైన 26 మంది కౌన్సిలర్ అభ్యర్థులలో 17 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, ఒకరు బీజేపీ అభ్యర్థి ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా 8 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉన్నారు. అంతకుముందు రెండు రోజులుగా క్యాంపునకు వెళ్లిన కాంగ్రెస్ కౌన్సిలర్ లు అభ్యర్థులు 10:30 కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చర్యాల ఆంజనేయులు, సిడిసీ చైర్మన్ గడీల రాంరెడ్డి లతో కలిసి నేరుగా మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార అనంతరం సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణ అభివృద్ధి కి కట్టుబడి



ఉన్నామని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను పూర్తి చేస్తామన్నారు. సదాశివపేట మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీ రావడంతో మున్సిపల్ చైర్ పర్సన్ గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా రేణుక చిరు లు ప్రమాణ స్వీకారం చేశారు.




Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.